

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


బండి ఆత్మకూరు
**వంతెన దిమ్మెలకు పగుళ్లు**




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 224 పేజీలు - 08 వెల - 05/-

సోమవారం 10-08-2026




# అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న సీఎం

మిగతా 2లో

- గిరిజన మహిళలతో కలిసి ధింసా నృత్యం, డప్పు కొట్టి అలరించిన సీఎం
- దేశానికి ఉన్నట్టే ప్రతి పౌరుడికీ వ్యక్తిగత విజన్ ఉండాలని పిలుపు
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే తన సంకల్పమని స్పష్టం చేసిన చంద్రబాబు
- నిబద్ధతతో పనిచేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్ఘాటన



అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ వారితో మమేకమయ్యారు. డప్పు వాయిస్తూ, ధింసా నృత్యకారులతో కలిసి అడుగులు వేస్తూ అందరినీ ఉత్సాహపరిచారు. ఆదివారం విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన చంద్రబాబుకు గిరిజన మహిళలు,

## పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ..

- నల్లబెల్లిలో దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ
- హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్
- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చెక్కులు అందజేత
- సుదర్శన్‌రెడ్డితో అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగం
- పార్టీ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రకటించిన రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను కేసీఆర్ స్వయంగా సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని

మిగతాది 2లో

## ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!




- హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య
- సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా
- సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు
- సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం
- ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా

రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ా×=) కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

మిగతాది 2లో

## రాజమండ్రి ప్రమాద ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి

రాజమండ్రి రోడ్డు ప్రమాద బాధితురాలు, మెడికో ప్రియాంక చికిత్స పొందుతూ కన్నుమూత



- సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం
- మరణాన్ని ధ్రువీకరించిన వైద్యులు
- ప్రమాదానికి కారణమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే అరెస్ట్

రాజమండ్రిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికో ప్రియాంక మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. గత ఐదు రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం తుదిశ్వాస విడిచింది. ఓ వైద్యురాలిగా ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రియాంక అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.వివరాల్లోకి వెళితే, ఆగస్టు 3వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ప్రసాదిత్యమాల్ ప్రాంతంలో ప్రియాంక తన స్కూటర్‌పై వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన సురవరపు దశ్వంత్,

మిగతాది 2లో



2

## ఇవాళ జరిగిన దాడిలో చనిపోయి ఉండేదాన్ని

- పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కారుపై రాళ్ల దాడి
- మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లగా ఘటన
- పోలీసుల సమక్షంలోనే దాడి జరిగిందని మమత ఆరోపణ
- దాడిని ఖండించిన బీజేపీ, తమకు సంబంధం లేదని వెల్లడి

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారుపై నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. కోల్‌కతా సమీపంలోని ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆమె కాన్వాయ్‌పై కొందరు రాళ్లు, ఇటుకలు, వాటర్ బాటిళ్లు విసిరారు.



2

## దామచర్ల తానే రాజు తానే మంత్రి అనుకుంటున్నారు: బాలినేని ఫైర్

- ఒంగోలులో టీడీపీ, జనసేన నేతల మధ్య ముదిరిన వివాదం
- ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌పై జనసేన నేత బాలినేని తీవ్ర ఆరోపణలు
- ఇసుక, మైనింగ్, వైన్‌లో ఎమ్మెల్యేకు వాటాలు ఉన్నాయని ఆరోపణ
- సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని విచారణ జరపాలని డిమాండ్

పొత్తు ధర్మం వల్లే ఇంతకాలం ఓపిక పట్టామని, ఇక చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిక అధికార కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన తెలుగుదేశం, జనసేన మధ్య ప్రకాశం జిల్లా ఒంగోలులో విభేదాలు తారాస్థాయికి చేరాయి.

మిగతాది 2లో

## బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా పెరిగిన గిరాకీ.. కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు!




- ఆపరేషన్ సిందూర్‌తో బ్రహ్మోస్‌కు అంతర్జాతీయంగా భారీ డిమాండ్
- పాక్ వద్ద ఉన్న చైనా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను విజయవంతంగా ఛేదించిన క్షిపణి
- వియత్నాం, ఇండోనేషియాతో వందల మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- ఎరిగిన డిమాండ్‌కు అనుగుణంగా దేశంలోని నాలుగు కేంద్రాల్లో ఉత్పత్తి వేగవంతం

భారత అమ్ములపొదిలోని బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీయంగా గిరాకీ అమాంతం పెరిగింది. ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఈ క్షిపణి చూపిన అద్భుతమైన పనితీరు, దాని కచ్చితత్వం,

## నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు.. విద్యార్థుల నిరసన!

- నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ సూర్యకాంత్‌ను పిలవొద్దని విద్యార్థుల డిమాండ్
- దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి యాజమాన్యానికి లేఖ అందజేశారు
- నీట్ నిరసనలపై సీజేఐ చేసిన వ్యాఖ్యలే అభ్యంతరాలకు కారణంగా వెల్లడి
- ఇటీవలే ముంబై టిస్‌లోనూ ఇదే తరహా నిరసనలతో స్నాతకోత్సవం వాయిదా



హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన గళం విప్పారు. ఈ మేరకు దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ఒక లేఖ రాశారు. ఈ పరిణామం తెలంగాణ న్యాయ విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

మిగతాది 2లో

# రాజమండ్రి ప్రమాద ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి

ప్రసాదిత్యమాల్ ప్రాంతంలో ప్రియాంక తన స్కూటర్‌పై వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన సురవరపు దశ్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ అనే ఇద్దరు యువకులు ఆమె స్కూటర్‌ను ఉద్దేశపూర్వకంగా మూడుసార్లు ఢీకొట్టారు. ఈ ఘటనలో ప్రియాంక తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను రాజమండ్రిలోని స్థానిక ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్‌కు తరలించారు. అక్కడ ఆమెను కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ ఆమె కోలుకోలేకపోయింది. శుక్రవారం మధ్యాహ్నం 3:25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్టు కిమ్స్ వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు దశ్వంత్, ఆండ్రూలను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. కాగా, తన కుమార్తె మృతికి కారణమైన వారిపై సాధారణ ప్రమాద కేసు కాకుండా, హత్య కేసు నమోదు చేయాలని ప్రియాంక తండ్రి డిమాండ్ చేశారు. ఇది కేవలం ప్రమాదం కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యేనని ఆయన ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా సీసీటీవీ ఫుటేజి పరిశీలించిన అనంతరం, కావాలనే ఢీకొట్టినట్టు గుర్తించారు. హత్యాయత్నం సెక్షన్లతో కేసును మరింత పకడ్బందీగా మార్చారు. ప్రియాంక స్వస్థలం తెలంగాణలోని గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్ పూర్. ఆమె ఎంబీబీఎస్ అనంతరం రాజమండ్రిలో పీజీ చేస్తోంది. ఇప్పుడు ఆమె మృతితో స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ..

(మొదటి పేజీ తరువాయి)

నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సుదర్శన్‌రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచి నేత అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల పేరున చెరో రూ.1 కోటి, ఆయన తల్లి అమృతమ్మ సంరక్షణ కోసం రూ.25 లక్షల చెక్కులను కేసీఆర్ అందించారు. పిల్లల చదువులు, భవిష్యత్తుతో పాటు కుటుంబ సంక్షేమ బాధ్యతలను పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ రాక సందర్భంగా నల్లబెల్లికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద జనం కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చి కేసీఆర్ కాన్వాయ్‌కు దారి కల్పించారు. కేసీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!

సనత్‌నగర్‌లో సగానికి పైగా ఓట్లు రద్దు!

ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.

ఓట్ల తొలగింపునకు కారణాలేంటి?

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం గడువు ముగిసిన తర్వాత తుది లెక్కలు తేలనుండగా, ఆగస్టు 17న వెలువడనున్న ముసాయిదా జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు..

# విద్యార్థుల నిరసన!

వివరాల్లోకి వెళితే, 2026 బ్యాచ్ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతిపాదనను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీలో జరిగిన నీట్ నిరసనలపై సుప్రీంకోర్టులో జూలై 22న జరిగిన విచారణ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలే ఈ నిరసనకు ప్రధాన కారణం. ఆ రోజు విచారణ సందర్భంగా, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోలపై సుమోటో విచారణ చేపట్టడానికి ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో సీజేఐ, "వీడియోలు చూసే ఆసక్తి మాకు లేదు," "మా సమయాన్ని, మీ సమయాన్ని వృథా చేయకండి" వంటి వ్యాఖ్యలు చేశారని విద్యార్థులు తమ లేఖలో పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలు అసంబద్ధంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని, అందుకే ఆయనను స్నాతకోత్సవానికి పిలవరాదని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్‌కు మద్దతుగా విద్యార్థులు ఇప్పటికే ఒక పూట భోజనం చేయకుండా నిరసన తెలిపారు. తమ అభ్యర్థనను యాజమాన్యం పట్టించుకోకపోతే, వారం రోజుల నోటీసు ఇచ్చి ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అయితే, నల్సార్ యాజమాన్యం స్నాతకోత్సవం తేదీని గానీ, ముఖ్య అతిథిని గానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. కానీ, ప్రతి ఏటా సీజేఐని స్నాతకోత్సవానికి ఆహ్వానించడం నల్సార్‌లో ఒక సంప్రదాయంగా వస్తోంది. కాగా, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థుల నిరసనను ఎదుర్కోవడం ఇది రెండోసారి. ఈ నెల మొదట్లో ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (ుxూా)లో జరగాల్సిన 86వ స్నాతకోత్సవానికి కూడా ఆయనే ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. అయితే, ఎస్ఎఫ్ఐ అనుబంధ విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆ కార్యక్రమాన్ని చివరి నిమిషంలో వాయిదా వేశారు. ఇప్పుడు టిస్ తర్వాత నల్సార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కావడం గమనార్హం. విద్యార్థుల లేఖతో నల్సార్ యాజమాన్యం ఇప్పుడు ఇరకాటంలో పడింది.

# అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న సీఎం





అంతకుముందు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ప్రతి పౌరుడూ దేశం, రాష్ట్రం, గ్రామం, కుటుంబం కోసం ఓ సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సంప్రదాయాలను కాపాడుతున్న గిరిజనులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధిస్తారని కొనియాడారు. సామాన్య ఆదివాసీ మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి స్థాయికి ఎదగడమే దీనికి నిదర్శనమని గుర్తుచేశారు.

"మన సంకల్పమే మనకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చి ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది. అబ్దుల్ కలాం, ఎన్టీఆర్, ప్రధాని మోదీ వంటి ఎందరో సామాన్యులే సంకల్ప బలంతో అసాధారణ విజయాలు సాధించారు" అని చంద్రబాబు అన్నారు. "నేను, నా దేశం, నా రాష్ట్రం అనే భావనతో ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలనేది నా సంకల్పం" అని స్పష్టం చేశారు.

ఒక రైతు పంట పండించినా, ఒక విద్యార్థి బాగా చదివినా, ఉద్యోగి నిబద్ధతతో పనిచేసినా అదంతా దేశ నిర్మాణంలో భాగమేనని ఆయన వివరించారు. "వ్యక్తిగతంగా విజయం సాధించడం కూడా దేశ నిర్మాణంలో భాగమే. పనిచేసే ప్రతి వ్యక్తీ సమాజానికి ఆస్తి. అందరి గెలుపే దేశం గెలుపు" అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' దార్శనికతకు అనుగుణంగా, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత విజన్‌తో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ..

# ఆక్టోపస్ బిల్డింగ్ వరకు క్యూలైన్లు

- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల భారీ రద్దీ
- సర్వదర్శనానికి 20 నుంచి 24 గంటల నిరీక్షణ
- ఒక్కరోజే రూ.4.13 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం



తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో కొండపై విపరీతమైన రద్దీ నెలకొంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు బయటకు విస్తరించాయి. గోగర్భం డ్యామ్ సర్కిల్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు భక్తులు కిలోమీటర్ల మేర బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని అధికారులు వెల్లడించారు. నిన్న (ఆగస్టు 8) మొత్తం 87,658 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 40,606 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.13 కోట్లుగా నమోదైంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు 4.15 లక్షల లడ్డూలను విక్రయించగా, 3.09 లక్షల మందికి అన్నప్రసాదం అందించారు. వారాంతం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగినట్లు తెలుస్తోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ అధికారులు తాగునీరు, ఆహారం వంటి సౌకర్యాలు కల్పిస్తూ రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నాలు చేస్తున్నారు. భారీ రద్దీ నేపథ్యంలో, తిరుమలకు వచ్చే భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని టీటీడీ సూచిస్తోంది.

# దామచర్ల తానే రాజు తానే మంత్రి అనుకుంటున్నారు: బాలినేని ఫైర్

పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వైరం ముదిరింది. తాజాగా ఎమ్మెల్యే దామచర్ల తీరుపై బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేయడంతో ఈ వివాదం మరింత ముదిరింది. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలై, ఆ తర్వాత జనసేనలో చేరిన బాలినేని శ్రీనివాసరెడ్డి.. ఎమ్మెల్యే దామచర్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఒంగోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే దామచర్ల అరాచకాలు పెరిగిపోయాయి. తానే రాజు, తానే మంత్రి అన్నట్లుగా ఆయన వ్యవహరిస్తున్నారు. ఆయన తీరుతో సొంత పార్టీ టీడీపీ కార్యకర్తలే ఇబ్బందులు పడుతున్నారు" అని బాలినేని ఆరోపించారు. తమ వారిపై అన్యాయంగా కేసులు పెడుతున్నారని, తప్పు చేయని తన వాళ్లను కాపాడుకోలేకపోతే తాను నాయకుడిగా ఉండి ఉపయోగం ఏంటని బాలినేని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటితో ఆగకుండా, ఎమ్మెల్యేపై నేరుగా అవినీతి ఆరోపణలు చేశారు. "ఇసుక, మైనింగ్, వైన్‌లో ఎమ్మెల్యేకు వాటాలు ఉన్నాయి. ఆయనకు ప్రతిరోజూ మామూళ్లు అందుతున్నాయి. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే విచారణకు ఆదేశించాలి. అప్పుడే నిజానిజాలు బయటకు వస్తాయి" అని బాలినేని డిమాండ్ చేశారు. కూటమిలో పొత్తు ధర్మం పాటించాలనే ఉద్దేశంతోనే ఇన్నాళ్లూ తాము మౌనంగా ఉన్నామని, అయితే ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. "మా ఓపిక నశించింది. ఇకపై మేం, మా కార్యకర్తలు చూస్తూ ఊరుకోం. ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం," అని బాలినేని స్పష్టం చేశారు. ఈ బహిరంగ ఆరోపణలతో ఒంగోలులో కూటమి నేతల మధ్య విభేదాలు వీధికెక్కాయి. స్థానిక నాయకుల మధ్య మొదలైన ఈ పోరు, రాష్ట్రస్థాయిలో కూటమి నాయకత్వానికి కొత్త తలనొప్పిగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇవాళ జరిగిన దాడిలో చనిపోయి ఉండేదాన్ని: మమతా బెనర్జీ

పోలీసు కస్టడీలో మరణించినట్లు భావిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కార్యకర్త బిర్జూ కియోటే కుటుంబాన్ని పరామర్శించేందుకు మమతా బెనర్జీ వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. దోపిడీ ఆరోపణలపై అరెస్టయిన బిర్జూ, పోలీసుల కస్టడీలో మరణించాడు. ఈ నేపథ్యంలో, మమత పర్యటనను వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఆమె కారును చుట్టుముట్టి, దానిపై బురద పూశారు. "చోర్ భగావో" (దొంగను తరిమేయండి) అంటూ నినాదాలు చేశారు.

ఈ దాడిపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. పోలీసుల సమక్షంలోనే గుర్తుతెలియని వ్యక్తులు తన వాహనంపై రాళ్లతో దాడి చేశారని ఆమె ఆరోపించారు. "కారు అద్దాలు మూసి ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డాను. లేదంటే ఆ రాళ్లు తలకు తగిలి నా తల పగిలిపోయేది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, వారు కేవలం అధికార బీజేపీకి మాత్రమే రక్షణ కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఆమెతో పాటు ఉన్న లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కూడా అధికారుల వైఫల్యాన్ని విమర్శించారు.

ఈ ఘటనను రాష్ట్ర బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ఖండించారు. ఈ దాడితో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు. అయితే, సీఎం సువేందు అధికారి దీన్ని మమత సృష్టించిన డ్రామాగా అభివర్ణించారు. కస్టడీ మరణాన్ని రాజకీయం చేసేందుకే మమత బలవంతంగా ఆ ప్రాంతానికి వెళ్లారని ఆరోపించారు. మృతుడి కుటుంబ సభ్యులు అధికారుల తీరుపై సంతృప్తి చెందారని, మరణానికి కచ్చితమైన కారణం తెలియాలని మాత్రమే వారు కోరుకుంటున్నారని తెలిపారు. తన పర్యటనతో మమత ప్రజా జీవితానికి ఆటంకం కలిగించారని విమర్శించారు.

ఇటీవలే మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై కూడా ఆయన నియోజకవర్గంలో దాడి జరిగిన నేపథ్యంలో, తాజా ఘటనతో రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

# బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా పెరిగిన గిరాకీ..

# కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు!

'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఈ క్షిపణి చూపిన అద్భుతమైన పనితీరు, దాని కచ్చితత్వం, విధ్వంసక శక్తి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించాయి. ఈ ఆపరేషన్ తర్వాత బ్రహ్మోస్ కొనుగోలుకు పలు దేశాలు తీవ్ర ఆసక్తి చూపుతుండగా, ఇప్పటికే కొన్ని దేశాలతో భారీ ఒప్పందాలు కూడా ఖరారయ్యాయి. 'ది వీక్' పత్రిక ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, ఈ క్షిపణి కొనుగోలుకు చర్చలు వేగవంతమయ్యాయి.

2022 జనవరిలో ఫిలిప్పీన్స్‌తో 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్న భారత్, ఆపరేషన్ సిందూర్ తర్వాత మరిన్ని విజయాలు సాధించింది. వియత్నాం సుమారు 629 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని ఖరారు చేయగా, ఇండోనేషియా కూడా 200 నుంచి 300 మిలియన్ డాలర్ల మధ్య విలువైన ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది. యూరప్, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికాకు చెందిన డజనుకు పైగా దేశాలు కూడా బ్రహ్మోస్ కొనుగోలుపై ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయి.

### ఆపరేషన్ సిందూర్‌తో పెరిగిన ప్రతిష్ఠ

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే), పాకిస్థాన్‌లోని కీలక ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా, భారత వాయుసేన విమానాలు అంతర్జాతీయ సరిహద్దు దాటకుండానే సుమారు 15 బ్రహ్మోస్ క్షిపణులను పాక్ సైనిక స్థావరాలపై ప్రయోగించాయి. ఈ దాడుల కచ్చితత్వం, తీవ్రత పాకిస్థాన్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. ముఖ్యంగా, పాకిస్థాన్ మోహరించిన చైనా నిర్మిత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను బ్రహ్మోస్ విజయవంతంగా ఛేదించడం ఒక కీలక పరిణామం. ఈ క్షిపణి దాడుల ధాటికి తట్టుకోలేకే పాకిస్థాన్ వెంటనే కాల్పుల విరమణకు పిలుపునిచ్చిందని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామమే బ్రహ్మోస్‌పై ప్రపంచ దేశాలకు నమ్మకాన్ని పెంచింది.

### పెరిగిన ఉత్పత్తి.. భవిష్యత్ ప్రణాళికలు

పెరుగుతున్న దేశీయ, అంతర్జాతీయ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని భారత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచింది. హైదరాబాద్, నాగ్‌పూర్, పిలానీలతో పాటు ఇటీవల లక్నోలో కొత్తగా ప్రారంభించిన ప్లాంట్‌లో కూడా ఉత్పత్తి మొదలైంది. ప్రస్తుతం ఈ నాలుగు కేంద్రాల్లో నెలకు కనీసం నాలుగు క్షిపణులను తయారు చేసే సామర్థ్యం ఉండగా, దీనిని మరింత విస్తరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత నావికాదళంలోని ప్రతి ప్రధాన యుద్ధనౌక, వాయుసేనలోని ప్రతి ఫైటర్ జెట్‌ను బ్రహ్మోస్‌తో సన్నద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బ్రహ్మోస్ ప్రస్థానం బ్రహ్మోస్ ప్రాజెక్టుకు 1997లో అంకురార్పణ జరిగింది. అప్పటి డీఆర్‌డీఓ చీఫ్ ఏపీజే అబ్దుల్ కలాం నేతృత్వంలోని ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భూమికి సమీపంగా ప్రయాణించే క్రూయిజ్ క్షిపణి లోటును గుర్తించారు. ఈ క్రమంలోనే రష్యాతో కలిసి బ్రహ్మోస్ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. డీఆర్‌డీఓ, రష్యాకు చెందిన ఎన్‌పీఓ మషినోస్ట్రోయేనియా (చీూ మీఖంప్రఅఅశీర్‌తీశీఎవఅఅఖు) సంయుక్త భాగస్వామ్యంతో 'బ్రహ్మోస్ ఏరోస్పేస్' ఏర్పడింది. తొలినాళ్లలో 'పీజే-10' అనే కోడ్‌నేమ్‌తో అత్యంత రహస్యంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేశారు.

మరోవైపు, బ్రహ్మోస్‌లో కొత్త వేరియంట్ల అభివృద్ధిపై కూడా శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. నీటి అడుగున ప్రయోగించే సామర్థ్యమున్న వెర్షన్, తేలికైన మినీ వేరియంట్‌ను రూపొందించే పనులు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో బ్రహ్మోస్‌ను తయారు చేసి, తేజస్, ఎల్‌సీఏ ఎంకే 2 వంటి దేశీయ యుద్ధ విమానాలకు అనుసంధానించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

# బి.సి.ల హక్కుల సాధనకు రౌండ్ టేబుల్ సమావేశం: 50% చట్టసభల రిజర్వేషన్‌తో పాటు బి.సి. రక్షణ చట్టం తక్షణమే అమలు చేయాలి



పల్లె వెలుగు –ప్యాపిలి బి.సి.ల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా జాతీయ బి.సి. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బి.సి. సంఘాల నేతలు, కుల సంఘాల నాయకులు పాల్గొని బి.సి.ల ప్రాతినిధ్యం, వర్తమాన సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ?అనంతరం జాతీయ బి.సి. సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వానికి, రాజకీయ పార్టీలకు తమ ప్రధాన డిమాండ్లను స్పష్టం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. బి.సి. వర్గాల సామాజిక, ఆర్థిక భద్రతను రక్షించేందుకు ప్రభుత్వం వెంటనే సమగ్రమైన 'బి.సి. రక్షణ చట్టం' తీసుకువచ్చి పక్కాగా అమలు చేయాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి.లకు పూర్వపు 44 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించి అమలు చేయాలి. అసెంబ్లీ, పార్లమెంట్ వంటి చట్టసభల్లో బి.సి.ల జనాభాకు తగినట్లుగా 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. ?ఈ సమావేశంలో జాతీయ బి.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతుల సురేష్, రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్ కుమార్, విజయవాడ సిటీ అధ్యక్షులు శీలం మల్లేశ్వరరావులతో పాటు పలువురు బి.సి. సంక్షేమ సంఘ నాయకులు, వివిధ బి.సి. వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓ యువతా.. జీవిత సవాళ్లనే సోపానాలుగా మార్చుకో



పల్లె వెలుగు: మనిషి జీవితం సవాళ్లమయం. సవాళ్లు లేని జీవితం సముద్రం లేని అలలాంటిది. పోరాటం లేని గమనం గమ్యం లేని బాటలాంటిది. కష్టాల సుడిగుండాలు చుట్టుముట్టినా ధైర్యమే శ్వాసగా ముందడుగు వేయాలి. నిరాశల చీకటిని చీల్చుకుంటూ కొత్త ఉషస్సు మనల్ని పిలుస్తోంది. ఆశతో జీవిస్తూ, ఆశయాలను సాధించే వరకు విశ్రమించకూడదు. ఆర్థిక ఇబ్బందులు మనల్ని కుంగదీయవచ్చు. సామాజిక ఒత్తిళ్లు వెనక్కి నెట్టవచ్చు. అయితే ప్రతి సవాలు వెనుక ఒక అద్భుతమైన అవకాశం దాగి ఉంటుంది. ఆత్మవిశ్వాసమే విజయానికి మార్గం చూపుతుంది. ముందున్న జీవితం ఎంతో అద్భుతమైనది. నిరాశకు చోటివ్వకుండా నిరంతరం ముందుకు సాగాలి. ఆశే ప్రాణంగా, ఆశయమే మార్గంగా చేసుకుని సవాళ్లను ఎదురించి నిలబడాలి. యువతకు పిలుపు యువతరమా! సవాళ్లకు భయపడి వెనకడుగు వేయకండి. ఆర్థిక, సామాజిక అడ్డంకులను మీ ఎదుగుదలకు మెట్లుగా మార్చుకోండి. నిన్నటి వైఫల్యాలు నేర్పిన పాఠాలతో నేటి సవాళ్లను ధీటుగా ఎదుర్కొంటూ అద్భుతమైన భవిష్యత్తును సొంతం చేసుకోండి. మీ శ్రమను విజయానికి ఇంధనంగా మార్చుకోండి. ఆశల రెక్కలతో ఉన్నత శిఖరాలకు ఎగరండి. మీ గమ్యాన్ని మీరే నిర్దేశించుకోండి. గత జ్ఞాపకాలను పక్కనపెట్టి, ఆశావహ దృక్పథంతో ముందడుగు వేద్దాం. రాబోయే అద్భుతమైన జీవితాన్ని మన సొంతం చేసుకుందాం. -- నేదునూరి కనకయ్య అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం రచయిత, కాలమిస్ట్, కరీంనగర్

# మహానందిలో వసతి గదుల నిర్మాణానికి రూ. 5.50 లక్షల విరాళం

మహానంది, పల్లె వెలుగు మహానంది దేవస్థానంలో వసతి గదుల నిర్మాణానికి భక్తులు రూ 5.50 లక్షలు విరాళంగా అందజేశారు. ఆదివారం హైదరాబాద్ కు చెందిన యలమంచిలి



నవీన్,నాగిని దంపతులు స్వామి అమ్మవార్ల దర్శనార్థమై వచ్చారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్ల దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి తెలుసుకున్నారు. ఇందులో భాగంగానే ఒక సూటు గది నిర్మించడానికి అవసరమైన రూ.15 లక్షలు విరాళం ఇవ్వడానికి సమ్మతించారు. ఈ క్రమంలోనే రూ.5.50 లక్షలు ముందస్తు (అడ్వాన్స్) చెల్లింపులుగా ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి,చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి లకు అందజేశారు. దాతలను ఈవో శేష వస్త్రాలతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు

# సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు మూడవరోజు సుంకలమ్మ వీధి, బయటి పేట, బైరమల్ వీధి ప్రచారం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. సిపిఐ జాతీయ




సమితి పిలుపుమేరకు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మూడవరోజు సుంకులమ్మ వీధి బైటి పేట బైర్మల్ సీట్ లో ప్రచారం నిర్వహించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు.

ఈ ప్రచార జాతకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.

నాయకత్వం వహించిన వారు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీధర్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు, ధనుంజయ్ , మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, సరోజమ్మ పాల్గొన్నారు.

అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ

నంద్యాల పట్టణంలో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని పట్టణములోని మురికివాడలో అనేక దుర్భమైన జీవితం గడుపుతు సరైన మౌలిక వసతులు లేకుండా జీవిస్తున్నారు. పట్టణ శివారు ప్రాంతాలలో సీసీ రోడ్లు వీధి కాలువలు సరైన విద్యుత్ దీపాలు లేక జీవిస్తున్నారు. ఇటువంటి సమస్యల పైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా వార్డులలో ప్రచారం నిర్వహించి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సుంకులమ్మ వీధి బయటిపేట శాఖా కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు పార్టీ సభ్యులు ఇళ్ల స్థలాల అర్జీదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్ నగర్ నందు ముమ్మరంగా డోర్ టు డోర్ ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం.

**దాదాపుగా 3బూత్ లు 100% వెరిఫికేషన్ నమోదు ప్రక్రియ పూర్తి.**
**బూత్ ఇన్చార్జిలకు కృతజ్ఞతలు తెలియజేసిన వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల టౌన్ పరిధిలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఇంటి ఇంటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు నందు దాదాపుగా 5బూత్ లకు గాను ఇప్పటికి 3బూత్ లు 100% వెరిఫికేషన్ నమోదు ప్రక్రియ పూర్తి అయ్యాయి మరో 2బూత్ లు కూడ రెండు రోజుల్లో పూర్తి చేస్తాం అని వార్డు ఇంచార్జి బుగ్గరాముడు అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో నంద్యాల ఎమ్మెల్యే మరియు న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్,వారి కుమారులు ఎన్ ఎం డి.ఫిరోజ్ మరియు ఎన్ ఎం డి.ఫయాజ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని ఆయన అన్నారు.ప్రతిరోజు ప్రజలతో మమేకమై వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుంటూ దాదాపుగా ఈ కార్యక్రమాన్ని చివరి దశకు తీసుకువచ్చామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు బూత్ ఇంచార్జిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో అభయ డే నిర్వహణ.

**కోల్ కత్తా ఆర్.జి. కర్ ఆసుపత్రి సంఘటనలో మరణించిన మహిళా వైద్యురాలు జ్ఞాపకార్థం అభయ డేగా నిర్వహణ.**

**జాతీయ వైద్యుల రక్షణ చట్టం కావాలి. ఆంధ్రప్రదేశ్ వైద్య సిబ్బంది రక్షణ చట్టం కఠిన తరం చేయాలి: నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం విజ్ఞప్తి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల ప్రసూతి ,స్త్రీ వ్యాధి వైద్యుల సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం అభయ డే కార్యక్రమాన్ని సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ, కోశాధికారి డాక్టర్ సునీతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ 2024లో కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జరిగిన మహిళా వైద్యురాలి హత్య ఘటన అనంతరం వైద్య సిబ్బంది భద్రతపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ ప్రారంభమైందన్నారు. ఆసుపత్రులలో వైద్యులు,నర్సులు, ఇతర ఆరోగ్య రక్షణ సిబ్బందిపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండించడంతో పాటు, విధులు నిర్వహించే సమయంలో వారికి భద్రత కల్పించాలనే ఉద్దేశంతో అభయ డేను దేశవ్యాప్తంగా జాతీయ గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్య సేవలు అందించే వైద్య సిబ్బంది భయాందోళనలకు గురికాకుండా విధులు నిర్వర్తించేలా సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై, సమాజంపై ఉందన్నారు.

ఆరోగ్య సిబ్బందిపై హింసకు తావులేకుండా సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.




కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో వైద్య సిబ్బంది రక్షణ చట్టం సత్వరమే తీసుకురావలసిన అవసరం ఉందన్నారు.

ఆసుపత్రుల్లో వైద్యం పొందుతూ రోగి మరణించిన సందర్భంగా కానీ, ఏదైనా ఇబ్బంది తలెత్తిన సమయంలో రోగి బంధువులు ఫిర్యాదు చేసినప్పుడు పోలీసు శాఖ సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా అనుసరించాల్సిన నిర్దిష్ట విధివిధానాలు రూపొందించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలని కోరారు.

గైనకాలజీ వైద్యుల సొసైటీ కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి సమావేశంలో పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్య సిబ్బంది 2008 రక్షణ చట్టాన్ని సవరించి, వైద్య సిబ్బందిపై భౌతిక దాడులకు పాల్పడిన వారికి ఇప్పుడు ఉన్న రెండు సంవత్సరాల కారాగార శిక్షను ఏడు సంవత్సరాలకు పెంచి నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడానికి అనువుగా కఠిన తరం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ రాణి, కోశాధికారి డాక్టర్ సునీత, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ నాగ రేఖ,డాక్టర్ అరుణ కుమారి,డాక్టర్ శిల్ప,డాక్టర్ శశి కిరణ్, డాక్టర్ దివ్య తేజ, డాక్టర్ గింజుపల్లి అనూష పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే చర్యలు

మహానంది, పల్లె వెలుగు చట్ట వ్యతిరేక



కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల ఏఎస్పీ సుస్మిత హెచ్చరించారు. ఆదివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని బుచ్చమ్మ తోపులో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనుమానితుల ఇళ్లలో సోదాలు చేశారు. ఏఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తమ పిల్లలను బాగా చదివించాలన్నారు.మంచి నడవడికతో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్లు ఓబులేసు గంగాధర్, మహానంది, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది, బాల ఉసేని, జనార్ధన్, రాజీవ్, శేషు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరు వంతెన దిమ్మెలకు పగుళ్లు





బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 9: బండి ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న వంతెన దిమ్మెలకు పగుళ్లు ఏర్పడ్డాయి. ప్రస్తుతం కుందూనది పూర్తిగా ఎండిపోవడంతో దిమ్మెలకు పగుళ్లు ఏర్పడిన విషయం వెలుగులోకి వచ్చింది. 1967 వ సంవత్సరంలో కుందూనదిపై ఈ వంతెన నిర్మాణం జరిగిందని పెద్దలు చెబుతూ ఉన్నారు. అప్పటి కాలంలో ఈ వంతెనను పటిష్టంగా నిర్మించడం జరిగింది. కాలక్రమేనా భారీ వర్షాల కారణంగా వరద నీరు ఈ వంతెన ద్వారా ప్రవహించినప్పుడు వంతెన కు ఉన్న దిమ్మెలు కోతకు గురయ్యాయి. కుందూనదిలో నీటి ప్రవాహం లేకపోవడంతో దిమ్మెలు దెబ్బతిన్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వంతెనకు ఇరుప్రక్కల సపోర్టు లేకపోవడంతో చాలామంది వంతెన పైనుండి ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈ విషయాన్ని గుర్తించిన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ వంతెనకు ఇరు ప్రక్కల లావుపాటి ఇనుప కడ్డీలను ఏర్పాటు చేసి పుణ్యం కట్టుకున్నారు. ప్రస్తుతం వంతెన కింద భాగంలో ఉన్న దిమ్మెలు దెబ్బతినడంతో భవిష్యత్తులో వంతెన దెబ్బ తినే ప్రమాదం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అదీగాక బండి ఆత్మకూరు బస్టాండ్ నుండి మండల తాసిల్దార్ కార్యాలయం వరకు 50 లక్షల రూపాయలతో రోడ్డు వెడల్పు చేయాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు అంచనాలు తయారు చేస్తున్నారు. వంతెన కింది భాగంలో దెబ్బతిన్న దిమ్మెలను మరమ్మత్తు చేయించడంలో అధికారులు దృష్టి చారించాలని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## నంద్యాల రోటరీ క్లబ్ ఆఫ్ నవనంది, ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ నవనంది

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం.

### ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.










పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో స్థానిక కోటవీధి మహానందిశ్వర స్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్ లో జరిగిన రోటరీ క్లబ్ ఆఫ్ నవనంది మరియు ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ నవనంది 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2026-2027 సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో రోటరీ క్లబ్ ఆఫ్ నవనంది నూతన అధ్యక్షుడిగా ఆర్టీఎన్. పిహెచ్.ఎఫ్. వంకదార త్రివిక్రమ కుమార్ , కార్యదర్శిగా ఆర్టీఎన్. పిహెచ్.ఎఫ్. గుండా విజయ్ కుమార్ , మరియు కోశాధికారిగా ఆర్టీఎన్. పిహెచ్.ఎఫ్. బి. శివ ప్రసాద్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఇన్నర్ విల్ క్లబ్ ఆఫ్ నవనంది అధ్యక్షురాలిగా వంకదార గాయత్రి , కార్యదర్శిగా గుండా హారిక , మరియు కోశాధికారిగా అనురాధ బాధ్యతలు స్వీకరించారు. రోటరీ క్లబ్ ప్రమాణ స్వీకార అధికారిగా పిడిజి కందుకూరి శ్రీరామ మూర్తి వ్యవహరించగా, ఇన్నర్ విల్ క్లబ్ ప్రమాణ స్వీకార అధికారిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ శ్రీమతి బి.వి. రత్నమ్మ వ్యవహరించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ సమాజ సేవే ధ్యేయంగా రోటరీ క్లబ్ ఆఫ్ నవనంది మరియు ఇన్నర్ విల్ క్లబ్ సంస్థలు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. నూతనంగా ఎన్నుకోబడిన బాధ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారి నాయకత్వంలో నంద్యాల పట్టణంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, పేద ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రామలింగారెడ్డి, చిన్నపరెడ్డి, దండే దస్తగిరి, పడకల సుబ్రహ్మణ్యం, రామశేషు మరియు రోటరీ మరియు ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు, నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# అపర సంజీవనిగా 108 సేవలు

### ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తికి సకాలంలో అత్యవసర వైద్యం
### కీసర 108 సిబ్బంది చాకచక్యంతో ప్రాణాపాయం నుంచి బయటపడిన వైనం



శామీర్‌పేట: పల్లె వెలుగు దినపత్రిక అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సేవలు అపర సంజీవనిగా నిలుస్తున్నాయి. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తికి సకాలంలో అత్యవసర వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన ఘటన శామీర్‌పేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొంత కృష్ణ (50) కుటుంబ కలహాల నేపథ్యంలో ఆదివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి వెంటనే ఉరి తాడును తొలగించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం 108కు ఫోన్ చేశారు. ఆ సమయంలో శామీర్‌పేట అంబులెన్స్ మరో అత్యవసర కేసులో ఉండటంతో కీసర 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కీసర 108 సిబ్బంది అత్యవసర వైద్య నిపుణుడు చిత్రం రవి, పైలట్ అఖిల్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అపస్మారక స్థితిలో ఉన్న కృష్ణను అంబులెన్స్‌లోకి తరలించి అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించారు. కృష్ణకు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది ఉండటంతో పాటు శ్వాసమార్గంలో ద్రవాలు అడ్డుగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈఆర్‌సీపీ (ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ ఫిజిషియన్) సూచనల మేరకు అత్యవసర చికిత్స ప్రారంభించారు.

నాడి వేగం, హృదయ స్పందన రేటు పడిపోకుండా అవసరమైన మందులు అందించడంతో పాటు, శ్వాసమార్గంలో అడ్డుగా ఉన్న ద్రవాలను సక్షన్ పరికరంతో తొలగించారు. ఆక్సిజన్ అందిస్తూ, అవసరమైన ద్రవాలు ఎక్కిస్తూ అంబులెన్స్‌లోనే అత్యవసర వైద్యం అందించారు. అనంతరం కృష్ణను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి అత్యవసర వైద్యం అందించిన కీసర 108 సిబ్బంది చిత్రం రవి, పైలట్ అఖిల్‌ను కృష్ణ కుటుంబ సభ్యులు అభినందించారు. వారి సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ, "మీరు చేసిన సేవను ఎప్పటికీ మర్చిపోలేం" అంటూ చేతులెత్తి నమస్కరించారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా

# సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈ నెల 10వ



తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా కార్యక్రమంలో సమర్పించవచ్చని, అలాగే ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# రైతు సంఘాల అఖిలపక్ష సమావేశం..

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయము నందు



నిర్వహించబడిన రైతు సంఘాల అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన రాయలసీమ సాగునీటి సాధనసమితి ఉపాధ్యక్షులు రామచంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించడమైనది ఈకార్యక్రమంలో ఆయా సంఘ నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని నూనెపల్లె మార్కెట్ యార్డ్ ను టిడిపి పార్టీకి ఆర్టిఏ ఆఫీస్ కార్యాలయముగా రెండు ఎకరాల భూమిని కేవలము వెయ్యిరూపాయల బాడుగతో ఇవ్వడం చాలా బాధాకరమని వివరించారు. ప్రస్తుతం ఉన్న కలెక్టర్ ఆఫీసు తాత్కాలికమైనది అది రైతుల వినియోగం కొరకు రైతుల పంటల కొరకు నిర్ణయించిన మైనది ఆ స్థలంలో కలెక్టర్ ఆఫీస్ నుంచి అక్కడ జరగవలసినటువంటి పంటల పైన జరుగుతున్న పరిశోధనలకు ఆటంక ఉండటం వల్ల పరిశోధనలు ఇబ్బందికరంగా మారిందని మాజీ రీసెర్చ్ ఆఫీసర్ శివామిరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన వారు సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు రామచంద్ర రెడ్డి, ఎ ఐ కె స్ జిల్లా కార్యదర్శి సోమన్న, న్యాయవాది సయ్యద్ అసదుల్లా, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్, వెల్ఫేర్ పార్టీ ఇండియా టౌన్ ప్రెసిడెంట్ అన్సర్ భాష, ఎస్ డి పి ఐ టౌన్ అధ్యడు మస్తాన్ ఖాన్, క్రిస్టియన్ జేఏసీ మోహన్, సి పి ఐ యం ఎల్ చౌడప్ప, కే ప్రసాదు మరియు రాముడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి

మహానంది, పల్లె వెలుగు ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చైర్మన్ నరాల





చంద్రమౌళీశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానంది దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా దేవస్థానం కార్యాలయంలో ఈవో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో 13 మంది ధర్మకర్త మండలి సభ్యులు చైర్మన్ గా నరాల చంద్రమౌళీశ్వర రెడ్డిని ఎన్నుకోవడంతో ఈవో ఆయనకు బాధ్యతలు అప్పగించారు. చైర్మన్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో మహానందిలో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, కూటమి నాయకులు భాష్యం రాముడు గౌడ్, గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, గంగిశెట్టి మల్లికార్జున తదితరులు పాల్గొని నూతన చైర్మన్, సభ్యులకు అభినందనలు తెలిపారు.

# శ్రీ కామేశ్వరి అమ్మవారికి చీరె సారే

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీదేవి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో చీరె, సారె సమర్పించారు. ఆదివారం ఆషాడ మాసం పురస్కరించుకొని



నంద్యాలకు చెందిన వాసవి మహిళా సంఘం భక్తులు ఆలయానికి చేరుకున్నారు. వీరికి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం మహిళలు తెచ్చిన స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు,అమ్మవారికి పసుపు కుంకుమలతో కూడిన వడి బియ్యం ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, వేద పండితులు రవిశంకర అవధాని లకు అందజేయగా పారు స్వామి అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద ఆశీర్వాదం చేశారు.

# గూడెంలో ఘనంఘా బోనాల ఉత్సవాలు

**అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, రాష్ట్ర ప్రజలందరూ సుఖిక్షంగా ఉండాలని అన్నారు.**

పల్లె వెలుగు, కీసర : బోనాల సందర్భంగా కీసర మండలంలోని గ్రామాలలో






దేవాలయాలను దర్శించుకున్న మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. బోనాల పండుగ సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కీసర మండలంలోని పలు దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.వన్నిగూడ గ్రామంలో తొలిసారి బోనాలకు ఎమ్మెల్యే రావడంతో వన్నీగూడ ముదిరాజ్ సంఘం నాయకులు మల్లారెడ్డికి గణస్వాగతం పలికి ఘనంగా సన్మానం చేసారు. ఎమ్మెల్యే మల్లారెడ్డికి ముదిరాజ్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజలతో మాట్లాడి బోనాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కీసర మండల ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు...

# రుద్రవరం లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు.



రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరంలోని ఎస్సీ కాలనీలో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వడ్డె రామకృష్ణుడు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం పంచాయతీలోని ఎస్సీ కాలనీ లో ప్రతి వీధి వీధి కి తిరిగి వీధి దీపాల సమస్యలు ఎక్కడ ఉన్నాయో తానే స్వయంగా తెలుసుకొని తన పర్యవేక్షణ లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే గ్రామపంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తామనీ తెలియజేసారు.అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు పారిశుధ్యం , త్రాగు నీటి సరపర, వీధి దీపాలను ఏర్పాటు చేసే లక్ష్యంతో గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కూడా సహకరించి పన్నులను సకాలంలో చెల్లించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# బి నాగిరెడ్డి పల్లెలో ఘనంగా బోనాల పూజ.



రుద్రవరం.పల్లె వెలుగు: రుద్రవరం మండలంలోని బి నాగిరెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లికి బోనాల పూజకార్యక్రమాన్ని గ్రామ ప్రజలు నిర్వహించారు. సాంప్రదాయాలను భావి తరాలైన యువతకు పరిచయం చేసే బృహత్తర కార్యాన్ని గ్రామస్తులు నిర్వహించారు. ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యతను ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు వర్షాలు సమృద్ధిగా కురవాలని , పాడిపంటలు సమృద్ధిగా కలగాలని పెద్దమ్మ తల్లికి బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగిదని గ్రామ పెద్దలు పలువురు తెలిపారు.

# టీడీపీ ఇంటింటి ప్రచారం....

**● మాచాపురం గడపగడపకూ టీడీపీ శ్రేణులు.... ● ఇంటింటికీ టీడీపీ.. ప్రజలతో నాయకుల మమేకం... ● గడపగడపకూ టీడీపీ.. ● సంక్షేమ పథకాలపై అవగాహన ,,,,, ● మండల కన్వీనర్ ఖాసీంవాలి..**

నందవరం పల్లె వెలుగు ఆగస్టు 9 నందవరం మండల పరిధిలోనే స్థానిక మాచాపురం గ్రామంలో జోరుగా టీడీపీ ఇంటింటి ప్రచారం టిడిపి మండల అధ్యక్షులు కాసింవలి మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది . టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని



ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారంగా నిరుపేదలకు ఉద్యోగాలు అందించారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసినాడని తెలియజేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బడే సబ్ గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు



# గడపగడపకూ టీడీపీ శ్రేణులు.

**ఇంటింటికీ టీడీపీ.. ప్రజలతో నాయకుడు, మండల కన్వీనర్ ఖాసీంవాలి..**

నందవరం పల్లె వెలుగు ఆగస్టు 9 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండల పరిధిలోనే స్థానిక మాచాపురం గ్రామంలో జోరుగా టీడీపీ ఇంటింటి ప్రచారం టిడిపి మండల అధ్యక్షులు కాసింవలి మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది . టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారంగా నిరుపేదలకు ఉద్యోగాలు అందించారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసినాడని తెలియజేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బడే సబ్ గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ రాబోయే రోజుల్లో మరిన్ని

# సేవా కార్యక్రమాల్లో అగ్రస్థానంలో ఉంటుంది..

**● ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బుకు 5అవార్డ్స్ రావడం హర్షనీయం ● పిచ్చల మల్లేశ్వర్ రెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షులు ● రోటరీ క్లబ్ ను మరిన్ని సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతదే ● ఫాస్ట్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి ● ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు అన్ని రంగాల్లో ముందు ఉంది ● పాస్ట్ ప్రెసిడెంట్ ప్రముఖ పారిశ్రామికవేత్త ● టీఎంసీ వేణుగోపాల్ ● 2005 2006 లో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు 5అవార్డు రావడం చాలా సంతోషం ● రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారాయణ ● రోటరీ క్లబ్ కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ ● రోటరీ క్లబ్ సేవలు అమోఘం మాజీ ప్రధాన కార్యదర్శి రత్నరాజు**

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 9 పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు 2005- 2006, సంవత్సరానికి గాను 5ప్రముఖ అవార్డ్స్ రావడం హర్షినియమని ఆళ్లగడ్డ రోటి క్లబ్ అధ్యక్షులు పిచ్చల మల్లేశ్వర్ రెడ్డి అన్నారు ఆదివారం నాడు పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముందుగా రోటరీ క్లబ్ ఆనవాయితీ ప్రకారం ప్రార్థన గీతం క్లబ్బు ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ఇటీవల గోవాలో జరిగిన కార్యక్రమంలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు కు 5అవార్డ్స్ రావడం పట్ల ప్రతి ఒక్కళ్ళు ప్రశంసించారని ఆయన తెలిపారు. ఈ అవార్డుసును గోవాలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ తరఫున అసిస్టెంట్ గవర్నర్ దేవిశెట్టి హరీష్ బాబు అవార్డ్స్ అందుకున్నారని ఆయన తెలిపారు. 1)రోటరీ సర్వీసెస్ లో భాగంగా అవార్డు రావడం ఈ అవార్డును దేవిశెట్టి హరీష్ బాబు అందుకోవడం మంచి పరిణామం అన్నారు. అలాగే 2పబ్లిక్ ఇమేజ్3 ఎడ్యుకేషన్ స్టూడెంట్ వెల్ఫేర్4 కమ్యూనిటీ సర్వీసెస్5 నేషనల్ బుల్డర్ అవార్డు వచ్చాయి అన్నారు. మున్ముందు ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అన్ని రంగాల్లో ఇంకా ప్రపంచవ్యాప్తంగా పేరు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు,

అనంతరం పోలేపల్లి సత్యనారాయణ సెక్రెటరీ బైసాని రవి ప్రకాష్ మాట్లాడుతూ తమహాయంలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కు 5 అవార్డులు రావడం అందరూ భాగస్వాములై కలిసి పనిచేసినందుకే ఈ అవార్డులు వచ్చాయని

అలాగే రోటరీ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి దాదాపుగా 2,60,000














రూపాయలు బహుమతులు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అధ్యక్ష కార్యదర్శులు కూడా మన ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ను అనంత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు వారన్నారు ఐదు అవార్డు రావడం పట్ల రోటరీ క్లబ్ కుటుంబ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు, పాస్ట్ ప్రెసిడెంట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ రోటరీ క్లబ్ కు యువత ముందుకు వచ్చి ఇంకా మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆళ్లగడ్డ క్లబ్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తెప్పించే బాధ్యత యువత పైన ఉందని ఆయన అన్నారు. మాజీ అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ మాట్లాడుతూ నాడు రోటరీ క్లబ్ చేసిన కార్యక్రమాల గురించి తెలుపుతూ వాటిని స్ఫూర్తిగా తీసుకుంటూ నేడు అలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని అందుకు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు ఆళ్లగడ్డ క్లబ్ కు ఐదు అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం పరుస్తూ రాబోయే రోజుల్లో వేల మరిన్ని అవార్డులు రివార్డులు రావాలని ఆయన కోరారు. మాజీ క్లబ్బు ప్రధాన కార్యదర్శి రత్నరాజు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయమని పెద్దల సహకారంతో క్లబ్ ను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు, అనంతరం రోటరీ క్లబ్ లక్కీ డిప్పు డ్రా తీయగా మాజీ అధ్యక్షులు టీఎస్ సత్యనారాయణకు బహుమతి లభించింది,

ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ప్రెసిడెంట్ వై పాపిరెడ్డి క్లబ్బు సీనియర్లు బ్యాంకు బాలిరెడ్డి మాటీవీ ప్రసాద్ నిచ్చెన మెట్ల రామయ్య సోముల శేఖర్ రెడ్డి శివ చంద్రారెడ్డి ,బండారు దస్తగిరి బచ్చాపురం అన్నెం శేఖర్ రెడ్డి ,సుబ్బరామయ్య పాల్గొన్నారు,

# గిరిజనుల సంక్షేమం, విద్య,

## మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత.



-గిరిజన ప్రాంతాల్లో తాగునీరు, గృహ వసతి, విద్య, ఉపాధి సమస్యల పరిష్కారానికి సమగ్ర చర్యలు.

-గిరిజన యువత ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధితో స్వయం సాధికారత

☛జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.







గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా 46 గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేయడంతో పాటు, ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజనుల విజ్ఞప్తి మేరకు అమ్మవారి ఆలయం, కొత్త ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు పాత పాఠశాల భవనాన్ని నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అందించే పథకాలు, సేవలు అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### గిరిజన విద్యకు అత్యంత ప్రాధాన్యత

గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి కెరీర్‌ను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏ విభాగంలో డిగ్రీ పూర్తి చేసినా పోటీ పరీక్షలకు హాజరయ్యే అవకాశాలు లభిస్తాయని, అందువల్ల విద్యార్థులు డిగ్రీ విద్యను పూర్తి చేయడంతో పాటు నిరంతర సాధన, క్రమశిక్షణతో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలను చదవడమే కాకుండా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, కొమరం భీమ్, బిర్సా ముండా వంటి మహనీయుల జీవితాలను తెలుసుకుని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఆటలు, పాటలు, పుస్తక పఠనం, లైఫ్ స్కిల్స్ వంటి పాఠ్యేతర కార్యకలాపాల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని, తద్వారా నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.
జిల్లాలోని 9 ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 13 ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం, డెప్యుటేషన్ల రద్దు, మౌలిక వసతుల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. తరగతి గదులు, వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పాఠశాలల వారీగా గుర్తించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. అన్ని ఆశ్రమ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు గతంలోనే ప్రాధాన్యత ఇచ్చామని, అనేక చోట్ల పనులు పూర్తయ్యాయని లేదా తుది దశలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను సాధించాలని, బాల్య వివాహాల వైపు దృష్టి మళ్లించకుండా విద్య, ఉద్యోగం, స్వయం సాధికారతపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు.

### తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

***ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం, దీర్ఘకాలిక పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో తాగునీటి సమస్య తీవ్రతరం కాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. రిజర్వాయర్లలో లభ్యమయ్యే నీటికి తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. నీటి కొరత దృష్ట్యా రైతులు అధిక నీటి అవసరం కలిగిన వరి వంటి పంటల సాగుకు దూరంగా ఉండాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న సుమారు 40 గ్రామాలను గుర్తించి, నీటి ఎద్దడి నివారణ పనులకు ఇప్పటికే నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎల్.కె. తండా, సుగాలి మెట్ట తదితర ప్రాంతాల్లోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షించి పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.***

### గిరిజన భవన్‌కు స్థల పరిశీలన

జిల్లా కేంద్రంలో గిరిజన భవన్ ఏర్పాటు చేయాలన్న గిరిజన సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నంద్యాల పట్టణ పరిధిలో ప్రభుత్వ భూమి లభ్యత పరిమితంగా ఉండటం, అందుబాటులో ఉన్న కొన్ని భూములు నీటి వనరులకు సంబంధించినవి కావడంతో న్యాయస్థానాల మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉందని తెలిపారు. అందువల్ల నంద్యాల రూరల్, పాణ్యం రూరల్, మహానంది తదితర పట్టణానికి సమీప ప్రాంతాల్లో అనువైన స్థలాన్ని పరిశీలించి గిరిజన భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. శ్రీశైలంలోని మూసివేసిన ఎస్టీ హాస్టల్ భవనాన్ని స్వయంగా పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టి నిబంధనల మేరకు తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

### గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు

గిరిజన మహిళలు తయారు చేసే వెదురు బుట్టలు, ఆభరణాలు, ఆకులతో తయారు చేసే విస్తరాకులు, కప్పులు, తేనె తదితర ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే వారికి స్థిరమైన ఆదాయం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద వెదురుతో ప్రత్యేకంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను అక్కడ ప్రదర్శించి నేరుగా విక్రయించడంతో పాటు బల్క్ ఆర్డర్లు పొందేలా అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సదుపాయం త్వరలో అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

### చెంచు, పీవీటీజీ కుటుంబాలకు గృహ నిర్మాణానికి ప్రోత్సాహం

ప్రత్యేకంగా బలహీన గిరిజన తెగల ( పి వి టి జి) కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా మరింత మెరుగైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. పీఎం జన్మన్ పథకం కింద బైర్లూటీ, పాణ్యం కాలనీ, శ్రీశైలం మేకలబండ తదితర ప్రాంతాల్లో సుమారు 570 ఇళ్లు మంజూరయ్యాయని వెల్లడించారు. అర్హులైన పీవీటీజీ కుటుంబాలకు గృహ నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఆర్థిక సహాయం అందుతుందని, మిగిలిన లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించేలా అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.

### భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

రీ-సర్వే, డాటెడ్ ల్యాండ్స్, 22-ఏ తదితర భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ప్రతి చిన్న సమస్య కోసం జిల్లా స్థాయి అధికారుల వరకు రావాల్సిన అవసరం లేకుండా ఆర్‌డీఓ స్థాయిలోనే ఎక్కువ సమస్యలు పరిష్కారమయ్యేలా నిబంధనల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, పాస్‌బుక్‌లకు సంబంధించి వారసులకు ఎదురవుతున్న సమస్యలను ఐటీడీఏ ద్వారా పరిష్కరించి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెంచు లక్ష్మిగూడెం వద్ద మిగిలిన 17 ఎకరాల భూమికి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు, బోర్లు మంజూరు చేసి ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం అందించినట్లు వివరించారు.

***నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. అటవీ సంరక్షణకు సంబంధించిన నిబంధనలను ప్రజలు, అధికారులు సమష్టిగా పాటించాలని సూచించారు. చెంచు, ఇతర గిరిజన కుటుంబాలకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, ఐటీడీఏ ద్వారా అవసరమైన సహాయం, మార్గదర్శకాలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఐటీడీఏకు సంబంధించిన పాత ఫిర్యాదులు, విచారణలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో సమన్వయం మరింత మెరుగుపరచేందుకు ముగ్గురు డీఎఫ్ఓలతో త్వరలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో శ్మశాన వాటికలకు స్థల సమస్యను పరిష్కరించేందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి, హిల్ పోరంబోకు భూములను పరిశీలించి అవసరమైన చోట్ల స్థానిక సంస్థలకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. శ్మశాన వాటికలకు వెళ్లే మార్గంలో వాగులు దాటాల్సి వస్తున్న ప్రాంతాల్లో అవసరమైన వంతెనలు, కల్వర్టుల నిర్మాణానికి చర్యలు చేపడతామని చెప్పారు.***

*ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలో వారి ప్రతిభ, ఉత్సాహం, భావ వ్యక్తీకరణను ప్రశంసిస్తూ, వారికి శిక్షణ అందించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి, సోషల్ వెల్ఫేర్ డిడి, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.*

---

# రోటరీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో బాధితుడికి 15 వేలు ఆర్థిక సహాయం

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 9 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం జి. జమ్మలదిన్నె గ్రామానికి చెందిన రజక రంగయ్య కు అనారోగ్యంతో బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో నంద్యాల




ఉదయానంద హాస్పిటల్ లో చేర్పించడం జరిగినది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న రజక రంగయ్యకు సమాచారం తెలిసిన వెంటనే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు తరపున అన్నెం.చంద్రశేఖర్ రెడ్డి బాచ్చాపురం శేఖర్ రెడ్డి రంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అవసరాల కోసం రూ 15 వేల రూపాయలు రోటరీ క్లబ్ తరఫున అన్నెం చంద్రశేఖర్ రెడ్డి ద్వారా అందజేయడం బాధితునికి అందజేశారు అన్నెం చంద్రశేఖర్ రెడ్డి రోటరీ కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పిచ్చుల మల్లేశ్వర్ రెడ్డి, నిచ్చెన మెట్ల రామయ్య పాల్గొన్నారు

---

## తహసిల్దార్ వాహనం వినియోగంపై ఆరోపణలు..

# విచారణకు డిమాండ్

వెలుగోడు, ఆగస్టు 09 పల్లె వెలుగు:-



hicle Rent, Toll fees, Drivers salary (incl.
a coverage of 2200 KM per month shall
hirty Five Thousand only) per month
R-VA) Dept. Dt.01.06.2017 and CBRO
MS released by Chief Commissioner of L

వెలుగోడు తహశీల్దార్ అధికారిక వాహనం వినియోగం, బిల్లుల చెల్లింపులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన పత్రాల వాహనం ఆధారంగా ఒప్పందం, ఆర్సీ నంబర్లు, మీటర్ రీడింగులు, టూర్ డైరీల్లో తేడాలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఒప్పంద పత్రాల్లో ఏపీ21 టి డబ్ల్యు1216 వాహనం నంబర్ ఉండగా, ఆర్సీ పత్రంలో ఏపీ 21టిఏ 1216 గా గుర్తించబడింది. అలాగే ఒప్పందానికి భిన్నమైన వాహనం వినియోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నెలకు 2,200కి సంబంధించిన నిబంధనలు ఉన్నాయి, కొన్ని నెలల్లో 1,775, 1,645, 1,983 సంవత్సరాలకు మాత్రమే నమోదైనట్లు, అయినా నెలకు రూ.33,780 చొప్పున పూర్తి బిల్లులు చెల్లించినట్లు ఆరోపిస్తున్నారు. అదే విధంగా అబ్దుల్లాపురం, వెల్పనూరు, రేగడగూడూరు పర్యటనలకు టూర్ డైరీలో 76 కేంద్రాలు నమోదు చేయడంపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాహన పొల్యూషన్ సర్టిఫికెట్‌కు సంబంధించి కూడా కోరిన కాలానికి సంబంధించిన పూర్తి వివరాలు అందలేదని గుర్తించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ప్రజాధనం దుర్వినియోగం జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

---



# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి.

రుద్రవరం.పల్లె వెలుగు : దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని దివ్యాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు జజ్జారి మరియదాస్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలోని సచివాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు జజ్జారి మరియదాసు మాట్లాడుతూ దివ్యాంగులకు జరుగుతున్నటువంటి అన్యాయాలు అక్రమాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. గ్రామాలలో దివ్యాంగులపై దాడులు ప్రతిదాడులపై ప్రభుత్వం దృష్టి సాధించాలని ఎందుకంటే అనేక చోట్ల అక్రమంగా ఆస్తులు గుంజుకోవడం దౌర్జన్యంగా భయపెట్టడం లాంటి చర్యలు రుద్రవరం మండలం లో చాలా గ్రామాలలో జరిగాయన్నారు. దాడుల గురించి అధికారులకు విన్నవించుకున్న ప్రభుత్వ అధికారులు సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. అది చాలా బాధాకరమని 2016 చట్టంలో 92 సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులను కోరారు. అంతేకాకుండా దివ్యాంగులకు 35 కేజీల అంతోదయ కార్డు మంజూరు చేయాలని ఇంటి స్థలాలు కేటాయించి వాటిలో ప్రభుత్వం ఇచ్చే పక్క గృహాలు మంజూరు చేయాలని షూరిటీ లేకుండా బ్యాంకు రుణాలు వ్యాపార నిమిత్తమై మంజూరు చేయాలని అలాగే ఉచిత కరెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రుద్రవరం మండల అధ్యక్షులు అబ్దుల్, గ్రామ అధ్యక్షురాలు మరియమ్మ ,నాగరాజు మల్లేష్ ,సలహాదారులు లక్ష్మిరెడ్డి ,పుల్లారెడ్డి ఎల్లప్ప సత్తార్ మరియు గ్రామ దివ్యాంగులు పాల్గొన్నారు.

# 45 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లా

విశాఖపట్నం జిల్లా ప్రతినిధి/గాజువాక, ఆగస్ట్9(పల్లె



వెలుగు దినపత్రిక) ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోంది. అనారోగ్యంతో బాధపడు తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి ఒక పెద్ద భరోసాగా నిలుస్తోంది. తాజాగా విశాఖపట్నం జిల్లాలోని గాజువాక పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, నియోజకవర్గానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు దాదా రూ. 45 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులుపల్లా శ్రీనివాసరావు స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు పల్లా శ్రీనివాసరావును కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న ఈ ఆర్థిక సహాయం తమకు ఎంతో ఊరటనిస్తోందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తోందని ఆయన స్పష్టం చేశారు. అనారోగ్య సమస్యలతో ఏ ఒక్క పేద కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీని అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గాజువాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటూ, ప్రతి అర్హుడైన పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని ఆయన హామీనిచ్చారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు అందుతున్న భరోసా తీవ్ర అనారోగ్యాలు, ప్రమాదాల బారిన పడి కార్పొరేట్ లేదా పెద్ద ఆసుపత్రుల లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఈ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. అర్హులైన బాధితులు ఆసుపత్రి బిల్లులు, వైద్య ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే, ప్రభుత్వం పరిశీలించి నేరుగా లబ్ధిదారు లకు లేదా ఆసుపత్రులకు నిధులు విడుదల చేస్తుంది. ఎలాంటి పైరవీలకు తావులేకుండా, అర్హత ఆధారంగా నేరుగా అందుతున్న ఈ సాయం పట్ల విశాఖ జిల్లా వ్యాప్తంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గాజువాక పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు అభిమాను లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం తమను ఆదుకుంటోందని భావిస్తున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి మరియు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

-----------------------------------------

# ఐ.యూ.డబ్ల్యూ.జే విజయనగరం,మన్యం జిల్లాల సమావేశం విజయవంతం

బొబ్బిలి, ఆగస్టు9(పల్లె వెలుగుదినపత్రిక):





ఇండిపెం డెంట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐ.యూ.డబ్ల్యూ.జే) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గురుగుబెల్లి అప్పలనాయుడు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. యోగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. సాంబయ్య ఆధ్వర్యం లో విజయనగరం మరియు మన్యం జిల్లాల సంయుక్త కమిటీల సమావేశం బొబ్బిలి లో వేదాంత డెవలపర్స్ కార్యాలయం లో అత్యంత ఘనంగా మరియు విజయవంతంగా జరిగింది. ?ఈ సమావేశానికి విజయనగరం మరియు మన్యం జిల్లాల పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, యూనియన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సవాళ్లు, ఆర్థిక ఇబ్బందులు మరియు వారి సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టులపై జరుగుతున్న వేధింపులను అరికట్టడంలోనూ, వారి హక్కులను కాపాడటం లోనూ యూనియన్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ?జిల్లాల వారీగా, మండలాల వారీగా యూనియన్ మరింత బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో ప్రతి జర్నలిస్టుకు అండగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు. ?సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులంతా బేధాభిప్రాయాలు లేకుండా ఐక్యంగా పోరాడాలని నాయకులు ఉద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యత మరియు హక్కుల పరిరక్షణే ఏకైక ప్రధాన లక్ష్యంగా భవిష్యత్తులోనూ కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ?ఈ సమావేశంలో పలువురు జిల్లా నాయకులు, సభ్యులు ప్రసంగించి సంఘాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు తమ పూర్తి మద్దతు తెలిపారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు,

విజయవాడ ఆగస్టు 09(పల్లె వెలుగుదినపత్రిక):





విజయవాడ(అంబేద్కర్ కళా వేదిక )ఆదివాసీ, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వారి చరిత్ర మన చరిత్రకు ముందుమాట" అని అన్నారు. ప్రకృతిని జయించకుండా, దానితో సహజీవనం చేస్తూ జీవించిన గొప్ప సంస్కృతి ఆదివాసీలదని కొనియాడారు. గిరిజన మహిళకు రాష్ట్రపతి పదవి సామాజిక న్యాయానికి నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం నిధులు, పథకాలు అందిస్తే.. చంద్రబాబు నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి వేగం పుంజుకుంటోందనితెలిపారు. గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు గిరిజన విద్యకు 29.28 శాతం నిధులు కేటాయించడం ద్వారా ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. విద్యే గిరిజన సమాజ అభివృద్ధికి అత్యంత శక్తివంతమైనసాధనమని, విద్యా అవకాశాలు పెరిగితే రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తు అందుతుందని అన్నారు. తిరువూరు గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు అందిస్తాము. చివరి గూడెం వరకు అభివృద్ధి "నగరాల అభివృద్ధి మాత్రమే అభివృద్ధి కాదు.. కొండల్లో, అడవుల్లో, మారుమూల గిరిజన గూడేల్లో నివసించే చివరి కుటుంబం వరకు అభివృద్ధి చేరినప్పుడే అది నిజమైన అభివృద్ధి" అని చిన్ని అన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులను పరిరక్షిస్తూ విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు,ఉపాధి, మౌలిక వసతులను గిరిజనుల గడపకు చేర్చడమే స్వర్ణాంధ్ర నిర్మాణంలో కీలకమని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఆదివాసీ, గిరిజన సమాజం అభివృద్ధి, ఆత్మగౌరవం, ఆత్మనిర్భరత వైపు మరింత ముందుకు సాగుతుందని కేశినేని చిన్ని ఆకాంక్షించారు. ఆదివాసీ అభ్యున్నతి ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, స్వర్ణాంధ్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

-----------------------------------------

## ఒంగోలులో ఘనంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య

# 5వ జాతీయ మహాసభలు ! హాజరైన కృష్ణ మాదిగ

ఒంగోలు, ఆగస్ట్ 9(పల్లె వెలుగుదినపత్రిక):ఉద్యమాల





పురిటిగడ్డ అయిన ఒంగోలు వేదికగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య 5వ జాతీయ మహాసభలు అత్యంత కనులపండువగా ప్రారంభమయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ (28 జిల్లాలు) మరియు తెలంగాణ (33 జిల్లాలు) నుండి వేలాదిగా తరలివచ్చిన మాదిగ ఉద్యోగులు, జాతీయ ప్రతినిధులతో ఒంగోలు నగరం గులాబీ మయంగా మరియు ఉద్యమ వాతావరణంతో దద్దరిల్లింది. ఈ మహాసభలకు ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభ ప్రారంభానికి ముందుగా దేశం కోసం, ఉద్యమాల కోసం ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి సభను ప్రారంభించారు. ఒంగోలు చేరుకున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేరుగా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా కార్యకర్తలు, ఉద్యోగులు చేసిన నినాదాలతో ఒంగోలు నగరం మార్మోగింది. ఈ జాతీయ మహా సభల నిర్వహణలో నిర్వాహక కమిటీ తీసుకున్న ప్రత్యేక జాగ్రత్తలు అందరినీ ఆకట్టుకున్నాయి. సభా హాల్‌లోకి ప్రవేశించిన ప్రతి మాదిగ ఉద్యోగి వందశాతం నిర్దేశిత డ్రెస్ కోడ్ (ఫ్యాంట్ లేదా షార్ట్) మరియు మెడలో జాతీయ సమావేశపు ఎంట్రీ ఐడీ కార్డుతో కనిపించారు. డ్రెస్ కోడ్‌లో ఏమాత్రం తేడా ఉన్నా లోపలికి అనుమతించని విధంగా కఠిన నిబంధనలు పాటించారు.

కేవలం మాదిగ ఉద్యోగుల జాతీయ ప్రతినిధులు మరియు సభ్యులను మాత్రమే లోపలికి అనుమతిస్తూ అత్యంత కట్టుదిట్టమైనక్రమశిక్షణను ప్రదర్శించారు. సభా ప్రాంగణంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు తాగునీరు, స్నాక్స్, టీలను అందజేశారు. సరిగ్గా మధ్యాహ్నం 2 గంటలకు లంచ్ విరామం ప్రకటించి, అరగంట విరామం అనంతరం రెండో సెషన్‌ను ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ నాయకులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చగా, వాటిని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎంతో శ్రద్ధగా పరిశీలించారు. సభా ప్రాంగణం ఉద్యోగులతో కిక్కిరిసిపోవడంతో, స్థలం సరిపోక బయట నుండే వేలాది మంది ఉద్యోగులు మీటింగ్ సారాంశాన్ని ఆసక్తిగా ఆలకించారు. చివరగా, తమ ప్రియతమ నాయకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అమూల్యమైన సందేశం కోసం రెండు తెలుగు రాష్ట్రాల మాదిగ ఉద్యోగులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూశారు. ఈ మహాసభను జాతీయ కోర్ కమిటీ చైర్మన్ మరియు జాతీయ అధ్యక్షులు (ఇంచార్జి) డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో అత్యంత విజయవంతంగా నిర్వహించారు.

# రూ.22.50 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన అనకాపల్లి ఎంపీ

అనకాపల్లి, ఆగస్ట్9(పల్లె వెలుగు దినపత్రిక) కష్టకాలంలో ఆపన్నులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి



పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్ అన్నారు. శుక్రవారం అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో వివిధ అనారోగ్య సమస్యలు, అత్యవసర వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబ సభ్యులకు రూ. 22 లక్షల 50 వేల 550 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఊరటనిస్తోందన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# బుద్ధగయ పరిపాలనా బాధ్యతలు బౌద్ధులకే అప్పగించాలి బొజ్జన్నకొండ దగ్గర నిరసన

అనకాపల్లి, ఆగస్ట్9 (పల్లె వెలుగు దినపత్రిక):బీహార్‌లోని ప్రపంచ ప్రఖ్యాత, అతి ప్రాచీన




బౌద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన 'బుద్ధగయ' పరిపాలనా బాధ్యతలను పూర్తిగా బౌద్ధులకే అప్పగించాలని డిమాండ్ చేస్తూ బుద్ధగయ విముక్తి రాష్ట్ర జె.ఏ.సి. ఆధ్వర్యంలో అనకాపల్లి లోని ప్రముఖ బౌద్ధ క్షేత్రం బొజ్జన్న కొండ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బోద్ గయ విముక్తి రాష్ట్ర జె.ఏ.సి. కో-కన్వీనర్ బోర వేణుగోపాల్ గౌతమ్ మాట్లాడుతూ,1949 నాటి బోధ్ గయ టెంపుల్ యాక్ట్ (దీ=ా ాష్ 1949) వల్ల బౌద్ధులకు అక్కడ తగిన ప్రాధాన్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుద్ధగయ పవిత్రతను, ప్రాముఖ్యతను కాపాడుతూ, దీనిని మరింత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. బుద్ధగయ విశిష్టతను దెబ్బతీయకుండా పూర్తి స్థాయి పరిపాలనా వ్యవస్థ బాధ్యతలను బౌద్ధుల చేతికే అందించేలా ప్రభుత్వాలు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ జె.ఏ.సి. ప్రతినిధులు ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బౌద్ధ భక్తులు, జె.ఏ.సి. నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విజయవాడ, ఆగస్టు 09(పల్లె వెలుగు దినపత్రిక) ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార




వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల్లోనూ ఆగని అభివృద్ధి, సంక్షేమం ! రాష్ట్ర ఆక్వా డైరెక్టర్ విత్తనాల బుజ్జి

కాట్రేనికోన, ఆగస్ట్ 9(పల్లె వెలుగు దినపత్రిక): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికి" రెండేళ్ల ప్రత్యేక కార్యక్రమం



కాట్రేనికోన గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకమ్మ చెరువు మరియు తిమ్మాపురం గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆక్వా డైరెక్టర్ విత్తనాల బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసిన విత్తనాల బుజ్జి, గత రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక పరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి మరియు కూటమి ప్రభుత్వం ఎక్కడా సంక్షేమానికి, అభివృద్ధికి విఘాతం కలగకుండా చూస్తున్నాయని స్పష్టం చేశారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను నేరుగా అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన కొనియాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి శ్రీనివాసరావు, రేవు వెంకట రమణ తదితరులు పాల్గొని ప్రభుత్వ పాలనా వైవిధ్యాన్ని, సంక్షేమ పథకాల తీరును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్, కామారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి, మెదక్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ములుగు, నల్గొండ, నారాయణపేట, సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోనూ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు పేర్కొంది. వర్షాల సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లకపోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com